# ఆరాధన క్రమము

## స్వస్థత పరిచర్య ఆదివారము

## 12 ఫిబ్రవరి, 2012



# పరివర్తనా పూరిత జీవితాలు

Please write to :
**THE GENERAL SECRETARY**
Christian Medical Association of India
Plot No. 2, A-3, Local Shopping Centre
Jankapur, New Delhi - 110 058
e-mail : cmai@cmai.org

## ఉపోద్ఘాతము

క్రీస్తు నందు ప్రియమైన సోదర సోదరీమణులారా,

ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 2వ వారము సి.యం.ఎ.ఐ. స్వస్థత పరిచర్య వారముగా పరిగణించుట ద్వారా జాతీయ స్థాయిలోనున్న కెథోలిక్ ఆరోగ్య సమాఖ్య, కెథోలిక్ బిషప్పుల సమావేశము, జాతీయ క్రైస్తవ సంఘముల సమాఖ్యలకు ఆరోగ్యము మరియు పరిపూర్ణమైన స్వస్థత పట్ల అంకిత భావమును పునరుద్ధరించుకొనుటకు (నూతనమైన పంథాలో నడిపించుటకు) మరొక పర్యాయము అవకాశము కల్పించుచున్నది. ఈ కార్యక్రమము 2012 ఫిబ్రవరి 6 వ తేది నుండి 12 తేది వరకు జరుగును. ఫిబ్రవరి 8న సి.యం.ఎ.ఐ. ప్రార్థనా దినము మరియు ఫిబ్రవరి 12న స్వస్థత పరిచర్య ఆదివారము.

స్వస్థత దేవునితో, తోటిమానవులతో ఉండవలసిన సంబంధం కలిగి ఉన్నది. ఈ పరిచర్య ద్వారా ప్రజల ఆరోగ్యము మెరుగుపడి, వారి జీవనశైలి, వారు ఎదుర్కొనుచున్న వాస్తవికతలకు మార్పు కల్గించుచున్నది. 2012 సి.యం.ఎ.ఐ. అంశము "పరివర్తనా పూరిత జీవితాలు" వారి దృష్టిని ఈ అంశము పై కేంద్రీకరించవేయుటకు, సమతుల్యత పాటించుటకు దోహదపడుచున్నది. సి.యం.ఎ.ఐ. వారిచే ఏర్పాటు చేయబడిన బైబిలు ధ్యాన పఠనముల పరివర్తన యొక్క భావమును గ్రహించుటకు, అవగాహన చేసుకొనుటకు సహాయపడుటయే గాక ఏ విధముగ మార్పునకు సాధనముగా ఉండగలమనునది కూడా సూచించుచున్నది. బైబిలు ధ్యాన పఠనములను లోతుగా ధ్యానించు కొలదీ ఈ అంశము స్పష్టమైనదిగా కనిపించినను దాని సౌందర్యము బహిర్గతమవుచున్నది / తేటతెల్లమవుచున్నది. ఈ నేపథ్యములో ఆదివారపు ఆరాధన క్రమము విశిష్టతను చేకూర్చుచున్నది.

- ఈ స్వస్థత పరిచర్య కార్యక్రమమంతటిని పాటించుట ద్వారా కొన్నిటిని చేయగలము.
- క్రైస్తవ వైద్యశాలలో కలిసి ఆరాధించుట మరియు వివిధ శాఖలలో, విభాగములలో ప్రత్యేకముగా ఆరాధన జరుపుట.
- ఇతర వైద్యశాలలలో, నర్సింగ్ హోమ్ / క్లినిక్స్ - క్రైస్తవులు, స్నేహితులు, ఇతరులు సహవాస కూడిక ద్వారా ఆరాధించుట.
- మీ సంఘములో - స్వస్థత పరిచర్య ఆదివారమును క్రైస్తవులందరికి సంబంధించిన ఈ అంశమును ధ్యానించండి. ఆరోగ్య సంబంధమైన వృత్తిని చేపట్టిన వారి కొరకు ప్రత్యేకముగా ప్రార్థించండి. వ్యాధి గ్రస్తులను దర్శించండి.
- మీ వ్యక్తిగత ప్రార్థన సమయములో ఏర్పరచబడిన 6 దినముల బైబిలు పఠనములను ధ్యానించి, మీకు కల్గు తలంపులను వ్రాయండి.
- స్వస్థత పరిచర్య ఆదివారమును, 6 దినముల ధ్యానములను ప్రార్థన పూర్వకముగా మీ సంఘములో ఆచరించుట ద్వారా సి.యం.ఎ.ఐ. పరిచర్య బలోపేతగుటకు ఆ సంస్థ మీమీద ఆధారపడియున్నది.
- ఈ కార్యక్రమమంతటిని రూపొందించి 13 భాషలలో తర్జుమా చేయుటలో సహాయపడిన బిషప్ కె.సి. దానియేల్, డా. జార్జిదాండీ, జాన్ సి ఊమెన్, శ్రీయుత రాజ్‌మోండల్, డా. పంతానందర్మ, డా. వివేక్ అరుల్‌రాజ్ మరియు ఇతరులకు మా కృతజ్ఞతలు.
- సి.యం.ఎ.ఐ - జాతీయ క్రైస్తవ స్వస్థత పరిచర్యను ఎలుగెత్తి చాటుచున్న సంస్థ. ఈ పరిచర్యలో 330 క్రైస్తవ వైద్యశాలలు, 10,000 మంది వైద్య వృత్తిని చేపట్టినవారు సభ్యులుగా వున్నారు. మరియు జాతీయ క్రైస్తవ సమాఖ్యకు ఆరోగ్యరంగంలో అధికార పూర్వకమైన అంగముగా వెలరాడుచున్నది. ఈ గొప్ప పరిచర్యలో వైద్యవృత్తిని చేపట్టిన ప్రతి క్రైస్తవ సోదరుడు / సోదరి అనగా వైద్యులు, నర్సులు, అల్లైడ్ హెల్త్ వృత్తిని చేపట్టినవారు, యాజమాన్య బాధ్యతలు గలవారు, గురువులు సభ్యులుగా చేరండి

(జీవిత సభ్యత్వము వైద్యులకు రూ. 2000.00 ఇతరులకు రూ. 1000.00)

- సి.యం.ఎ.ఐ. పరిచర్య కొరకు విరాళములను వ్యక్తిగతముగా, సంఘ పరముగ ఇచ్చువారికి మా కృతజ్ఞతలు, మీరిచ్చు ద్రవ్యము క్రైస్తవ వైద్యశాలలను అన్ని రంగములలో అభివృద్ధి పరచుటకు వాడబడును. విరాళములను గూర్చిన వివరములు www.cmai.org ద్వారా తెలుసుకోండి.

శుభములు, క్రీస్తులో మీ పరిచారకులు


డా. విజేయ్ అరుల్‌దాస్
సి.యం.ఎ.ఐ. ముఖ్య కార్యదర్శి

రె. జోబ్ జయరాజ్
సి.యం.ఎ.ఐ. గురువర్గ భాగపు కార్యదర్శి


# స్వస్థత పరిచర్య ఆదివారము

**ఫిబ్రవరి 12, 2012**

**ఆరాధన క్రమము**

**ధ్యానాంశము : పరివర్తనా పూరిత జీవితాలు**

1. ప్రారంభ ప్రార్థన
2. ప్రారంభ గీతము
3. ఆహ్వానము
4. స్వస్థత పరిచర్య ధ్యానాంశమును పరిచయము చేయుట

మానవులముగ పరిస్థితులకు తగినట్లు మన ఆహారమును, తత్వమును, జీవనశైలిని, వైఖరిని మార్చుకొను సామర్థ్యత గల్గియున్నాము. ఇట్టి మార్పు మనకు సంతోషము నొసగుటయందలో సందేహము లేదు. అయితే దేవుని ఇష్టముగా, ఆయన వారసులముగా పై తెల్పిన మార్పుల మనస్సుంచక మానవ స్వభావము బదులుగ దైవ స్వభావమును ధరించుకొనవలెను. దైవ గ్రంథములో పలుసార్లు ఈ పరివర్తనను గూర్చి వ్రాయబడినప్పటికి, వ్యక్తిగతముగ ఈ తీవ్రమైన తరలింపు ఎంత ప్రభావితము చేయునో మన మెరుగుదుము. మార్పు కల్గిన వెంటే మనలను సృష్టించిన సృష్టికర్త యొక్క లక్ష్యము, గురిపైన మన దృష్టిని కేంద్రీకరించెదము.

గతము పూర్తిగ మరుగున పడి నూతనమైనది స్థిరముగ ఉండుట సాధ్యమగును. ఈ పరివర్తన చెందిన వ్యక్తి జీవితములో ఆనందము పొంగుట వాస్తవము. ఈ తీవ్రమైన తరలింపు కొరకు మన దైనందిన జీవితములో దైవ సన్నిధిని కాంక్షించవలెను. దైవ సహాయము తప్పక మనకు లభ్యమగును.

5. ఆరాధనకు పిలుపు :

పరిశుద్ధుడైన దేవుడు తన్ను ఆరాధించువారు మాటలలోను, చేతలలోను పరిశుద్ధత కల్గి ఉండవలెనని కోరుచున్నారు. మన మధ్యనున్న దైవ సన్నిధి ఆయన కోరిక చిత్త ప్రకారము మేరకు ప్రతి ఒక్కరిని మార్చుటకు అచంచల విశ్వాసము కల్గించుచున్నది. ఆయన స్వరమును విను కోరికగల వారందరు ఏకీకృత మనస్సుతో సృష్టికర్తను ఆరాధించుటకు రండి.

6. కృతజ్ఞత చెల్లింపు (అందరు కలసి)ట.

సృష్టికర్తవైన దైవా, మా జీవితములో పరివర్తనను పోలివ్వకపోయినను, నేటివరకు చూపిన మీ దయగల ప్రేమ కొరకు, కృపకొరకు వందనములు.

సృష్టికర్తవైన దేవా, నీ వాక్యమును పదిపిగా చదివి, విని నీ చిత్తమును నెరవేర్చుటలో తప్పినప్పటికి నేటివరకు మమ్ములను క్షమించినందులకు వందనములు.

సృష్టికర్తవైన దేవా, నిన్ను అనుసరించుటలో అయిష్టత చూపించినప్పటికి ఇప్పటికి నీ సన్నిధిని

మామధ్య ఉండి మమ్ములను నడిపించినందులకు వందనములు.

సృష్టికర్తవైన దేవా, భవిష్యతులో మాకు మార్పునొసంగి నిరంతరము నీ బిడ్డలముగ నీతో జీవించు అభయము ఒసంగినందులకు, వందనములు ఆమేన్.

7. పాపపులొప్పుకోలు మరియు పాపక్షమాపణ ప్రకటన
(రెండవ ఆరాధన క్రమము పుటలు 18,19)

8. ప్రార్థన : సర్వశక్తి గల దేవా, ప్రతి ఒక్కరిలోని నీ ప్రసన్నత కొరకు వందనములు మా అనుదిన జీవితములలో నీ సన్నిధిని గుర్తించి వాస్తవమైన పరివర్తననొందుటకు సహాయము చేయుము. నీ సృష్టికి అంగీకారమైన జీవితము జీవించుటకు సహాయము నొసంగుము. మమ్ములను అంగీకరించి నీ మహిమ కొరకు వాడుకొనుము. నీ ప్రశస్త నామమున ప్రార్థించుచున్నాము ఆమేన్.

9. దైవ వాక్య పఠనములు :
మొదటి పాఠ్యభాగము : నిర్గమ కాండము 20:18-22
(అవసరమైన) దా.కీ:97
రెండవ పాఠ్యభాగము : రోమీయులకు 12:1-3
మూడవ పాఠ్యభాగము : పరి. మత్తయి 17:1-7
ప్రత్యేకమైన పాటలు

10. ప్రసంగము
11. విశ్వాస సూత్రము మరియు ప్రకటనలు
(రెండవ ఆరాధన క్రమము పుట 24)
12. విజ్ఞాపన

ప్రేమగల దేవుడా, మా జీవితములు మార్పునొంది నీ కోరికలను, నీ చిత్తమును నెరవేర్చుటకు మాకు బోధింపుము.

మౌనము

ప్రేమగల దేవుడా, మార్పునొందిన జీవితములను జీవించుటకు, ఇతరులతో సహవాసము కల్గియుండుటకు మమ్మును నడిపించుము.

మౌనము

ప్రేమగల దేవుడా, పరివర్తనా చెందిన జీవితమును అనుభవించుటకు, నీతో సన్నిహితముగ మెలుగుటకు సహాయము చేయుము.

మౌనము

ప్రేమగల దేవుడా, సి.యం.ఏ.ఐ. నాయకత్వపు కార్యక్రమములన్నిటిని, ఏకీకృత మనస్సుతో నిన్ను ఆరాధించి ఇతరులకు చేయు నీ పరిచర్యను దీవించుము.

మౌనము

అందరు :ప్రభువా కనికరించి మా మొరను ఆలకించుము.

13. కానుకలు – గీతము
14. ముగింపు ప్రార్థనలు, ప్రభువు నేర్పిన ప్రార్థన మరియు ఆశీర్వాదము (రెండి ఆరాధన క్రమము పుటలు 24, 25, 26)
15. ప్రభు భోజన సంస్కార ఆరాధనైనచో ప్రభు సంస్కారపు ఆరాధనను జరిపించవలెను.

పరివర్తనా జీవితములు కొరకై శుభాకాంక్షలు